తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
25 మార్చి 2024
పేజీలు : 08
Follow :

# కాంగ్రెస్ ప్రభుత్వంలో 180 మంది రైతుల ఆత్మహత్యలు

- ఎకరానికి 25 వేల నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలి
- మాజీ మంత్రి హరీష్ రావు





దేవరుప్పుల, మార్చి 24 (జనంసాక్షి) : జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పల మండలం చింతాబాయి తండాలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో నీళ్లు రాక బోర్లకు నీళ్లు అందడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు హరీశ్ రావు తో ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు లేక ఎండిపోయిన పంటలను చూపి కన్నీళ్లు పెట్టుకున్నారు. మూడు నెలల్లో శివశంకర్ అనే రైతు 6 బోర్లు, సత్యమ్మ 4 బోర్లు, నర్సింహా 3 బోర్లు, జంకు 9 బోర్లు, లక్ష్మి 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు పడలేదని వివరించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా తో మాట్లాడుతూ...రైతుల బాధలను చూస్తుంటే గుండె కదిలిపోతోంది. నీటి నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. ఒక్కోరైతు నాలుగైదు బోర్లు వేసి అప్పుల పాలయ్యారు. గోదావరి నదిలో నీళ్లు ఉన్నప్పటీ ప్రభుత్వం రైతులకు అందించలేక చేతులెత్తేసిందనీ మండిపడ్డారు. ఆరు గ్యారంటీల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదనీ రైతులను, రైతు కూలీలను, కౌలు రైతులను మోసం చేసిందనీ అన్నారు. ఎన్నికల ముందు రైతులకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపించి మోసం చేసిందనీ అన్నారు. డిసెంబర్ 9న 2 లక్షల మాఫీ చేస్తామని హామీ ఇచ్చి వంద రోజులు దాటినా ఇంత వరకు ఎందుకు రుణమాఫీ చేయలేదో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుబంధు కింద 15 వేలు ఇస్తామని మోసం చేసింద్రనీ గతంలో మేమిచ్చిన పది వేలు కూడా ఇవ్వడం లేదు అంటూ ఎద్దేవా చేశారు. కౌలు రైతులకు మిగతా 2లో..

# నేడే రంగుల కేళీ.. హోలీ



- వేడుకలకు సిద్ధమైన గ్రామాలు..
- రంగులు చల్లుకునేందుకు యువత సిద్ధం..
- ముగిసిన కామదహనం..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నేడు(సోమవారం) రంగుల కేళి.. హెూళి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు యువత సన్నద్ధమవుతుంది.. ఆనందోత్సాహాల మధ్య రంగులు చల్లుకునేందుకు అన్నివర్గాల ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారు. ఆదివారం రాత్రి కామదహనం ముగియడంతో హెూళి వేడుకలకు సర్వం సిద్ధమైంది. అన్ని పండుగల లాగే జిల్లాలో హెూళీ పండుగను కూడా ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు కూడా కొన్నిరోజుల ముందుగానే సిద్ధం చేసుకున్నారు. తెలంగాణలో హెూళీ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. విశేషమైన చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని కలిగి ఉంది. ఇందులో భాగంగా హెూళీకి కొన్నిరోజుల ముందు గ్రామాలు, పట్టణాల్లో ఒక్కో వాడకు పిల్లలు, యువకులు కలిసి బ్యాచ్ లుగా ఏర్పడి, ఇంటింటికి వెళ్లి 'జాజిరి జాజిరి' కోలాటం ఆటలు ఆడుతూ చందాలు అడిగి తీసుకున్నారు. కోలాటం సమయంలో పల్లెపదాల అల్లికలతో పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. గుమ్మం ముందు నిల్చొని కోలలు కొడుతూ పాటలు పాడి, ఆ ఇంటి వారు చందా ఇచ్చేంత వరకు మొండిగా వ్యవహరిస్తూ గడిపారు.

**ముగిసిన కామ దహనం..**

హెూళీకి ఒకరోజు ముందు ఫాల్గుణ పౌర్ణమి గడియల్లో కామదహనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా గ్రామాలు, పట్టణాల్లోని ప్రధానకూడళ్ల వద్ద కర్రలు, పిడకలు, ఇతర కలప వస్తువులతో కాముడిగా భావించి ఆదివారం రాత్రి కామదహనం చేశారు. ఈ కార్యక్రమం కూడా సరదాసరదాగా పలు నినాదాలు చేస్తూ నిర్వహించారు. కాముడికి మిగతా 2లో..



# కిక్కే కిక్కు



**నిర్మల్ పరిసర ప్రాంతాల్లోని సారంగాపూర్,దిలవార్ పూర్,లక్ష్మంచందా,మామడ మండలాలలు, మద్యం విక్రయాలకు నిలయంగా మారినాయి .మద్యం విక్రయాలు తరస్థాయి కి చేరయంటే ఇక్కడ ఏ రేంజ్ లో మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయో దీన్ని బట్టే తెలుస్తుంది.ప్రభుత్వ అనుమతు లు కల్గిన మద్యం దుకాణాల కంటే గ్రామాల్లో వెలసిన బెల్టు షాప్ లలో ఎక్కువగా మద్యం అమ్మకాలు జరుగుతుండం గమనర్హం. ఇంత జరుగుతున్నా పోలీసులు ,ఎక్సైజ్ అధికారులు బెల్టు షాప్ లు దాబాలపై కన్నెత్తి చూడక పోవడం కోస మెరుపు.**

– నిర్మల్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :



- జోరుగా బెల్టు దుకాణాల నిర్వహణ
- మామూళ్ల మత్తులో పోలీసులు,ఎక్సైజ్ అధికారులు
- గ్రామ అభివృద్ధి కమిటీల రూములు, కిరాణా దుకాణాలే అడ్డా

ప్రతీ గ్రామంలో విడిసీల ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు మామూళ్లకు లాలూచిపడి చూసి చూడనట్లు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారించడంతో గ్రామాల్లో బెల్టుషాపులు మూడు పువ్వులు అరుకాయలుగా కొనసాగునాయి. ప్రతి గ్రామములో మద్యానికి కొదవ లేకుండా ఉండడానికి గ్రామాల అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో నిర్మించిన రూమ్ లు కిరణ్ దుకాణాలలో మద్యం విక్రయాలను కొనసాగిస్తున్న ట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిరవేల్లి జాం స్వర్ణ కౌట్ల చించొలి ఎం చించొలి బి దని గోపాల్ పెట్ వంజర్ ఆలూరు,మామడ,కొరిట్ కల్,లక్మంచందా గ్రామాలతో పాటు తదితర గ్రామాలలో బెల్టు షాప్ లలో విచ్చలవిడిగా విక్రయిస్తున్న పోలీసులు ఎక్సైజ్ అధికారులు మాత్రం ముడుపులను తీసుకొని చూసిచూడన్నట్లు వ్యవరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్టు షాప్ ల నిర్వాహకులు ఇష్టరాజ్యంతో ఒక్కొక క్వార్టర్ పై అదనంగా రూ 10 నుండి 20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. మద్యాన్ని సేవించడానికి మద్యం ప్రియులకు దాబాలే అడ్డాగా మారాయి ముఖ్యంగా మండల కేంద్రంలో గల దాబాలలో పాటు చించొలి బి ఎక్స్ రోడ్డు సారంగాపూర్ లో మూడు దాబాలలో ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మద్యం ప్రియులు మద్యం సేవిస్తూ కిక్కు మీద కిక్కు వేస్తున్న దాబాల నిర్వాకులు ఇస్తున్నట్టు వంటి ముడుపుల మత్తులో పడి అటు వైపు పోలిసులు ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి కూడా చూడక పోవడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి

**ఎన్నికలకు విరుద్ధంగా అమ్మకాలు డంపులు**

రాష్ట్రంలో ఎన్నికల వేడఏక్కడంతో ఎన్నికల కమిషనర్ ఆదేశాలను సంబంధిత అధికారులకు జారీ చేయడంతో బెల్టు షాప్ లలో మద్యాన్ని విక్రయించే యజమానులు ఎన్నికల కమిషనర్ ఆదేశాలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలను బెల్టు షాప్ లలో జోరుగా కొనసాగిస్తు మద్యం. మిగతా 2లో..

# బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలి

- 52% ఉన్న బీసీలకు రాష్ట్రంలో 60 సీట్లు కేటాయించాలి..
- నవ సమాజ నిర్మాణం కోసం ఆధార్ పార్టీని ఆదరించాలి..
- రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలి..
- హైకోర్టు న్యాయవాది డాక్టర్ ఈడా శేషగిరిరావు గౌడ్..




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** బీసీలు రాజ్యాధికారం దిశగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని హైకోర్టు న్యాయవాది, ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఈద శేషగిరిరావు గౌడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మిగతా 2లో..

# ఇంటి నిర్మాణానికి ఇసుక ఉచితంగా అందించడం హర్షణీయం

**ఏటూరునాగారం, మార్చి 24(జనంసాక్షి) :** పేదవారి ఇంటి నిర్మాణానికి ఇసుక ఉచితంగా అందించాలని ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమని మండల అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఉచితంగా అందించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారని, మంత్రి సీతక్క చొరవతో సాధ్యమైనందున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్



ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్, మండల ఉపాధ్యక్షులు చెన్నూరు బాలరాజు, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్ని సత్యం, మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్, మండల యూత్ ఉపాధ్యక్షులు సయ్యద్ ముస్తఫా, సునార్కని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి : సీఐ



**దోర్నకల్, మార్చి 24(జనం సాక్షి):** ఎన్నికల కోడ్ అమూలులో ఉన్న నేపథ్యంలో హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని దోర్నకల్ సీఐ బంధం ఉపేందర్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సిఐ ఉపేందర్ రావు మాట్లాడుతూ మండల ప్రజలకు ముందుగా హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ ఎవరైనా మద్యం సేవించి గొడవలు సృష్టించిన, రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ అల్లర్లు చేసిన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మండలంలో తిరిగే వాహనాలపై గాని, జనాలపై గాని రంగులు చల్లకూడదని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు.

## హెూలీ ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ



**టేకుమట్ల, మార్చి 24 (జనంసాక్షి):** టేకుమట్ల మండలంలోని ప్రజలు హెూలీ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకో వాలని ఎస్ఐ ప్రసాద్ అన్నారు. మండలంలోని ప్రజలు హెూలీ వేడుకలు జరుపుకున్న అనంతరం యువకులు,పిల్లలు చెరువుల్లో, బావుల్లోకి,ఈతకు వెళ్ళొద్దని,ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్డు పై,హెూలీ పండుగ జరుపుకోవద్దని అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ టేకుమట్ల ఎస్ఐ ప్రసాద్ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**చిట్యాల, మార్చి 24 (జనంసాక్షి) :** మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ మండలంలోని నైన్ పాక క్రాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన భూక్య సమ్మూలాల్, హట్కారి రాజేష్ లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**చిట్యాల మార్చి 24 ( జనంసాక్షి) :** మండలంలోని జడల్ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 2001-02 పదవ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించిన గురువులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.. ఒక్కో విద్యార్థి తన చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ గుర్తు చేశారు. ఒక్కొక్కరి అనుభవాలను వివరించారు. స్నేహితులందరూ కలిసి ఒకరినొకరు కలిసి ఉండాలని ఆపదలో ఉన్న స్నేహితులకు ఆర్థిక సహకారాలు అందించేందుకు తోడ్పాటు నందించాలని,పూర్వ విద్యార్థులు చెప్పుకొచ్చారు సమాజంలో సేవా దృక్పథంతో అందరూ ముందుకు



వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పటి గురువులు శ్రీరాముల బుచ్చయ్య, దొర్న సమ్మిరెడ్డి, బోనాల సంధ్యారాణి, రాహుల్, కామిడి సతీష్ రెడ్డి, పద్మ, నరసయ్య, గంజి రవీందర్ ,నరసింహ స్వామి, పూర్వ విద్యార్థులు మోకిడి సతీష్, నల్ల సురేష్ రెడ్డి, పాడి రమణారెడ్డి, బండి సతీష్, సురేష్ ,బండారి సతీష్, అజ్మీర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నేడే రంగుల కేళీ.. హెూలీ

నమస్కరిస్తూ మంచి జరగాలని మొక్కుకున్నారు. కాముడ్ని కాల్చిన మరుసటి రోజే హెూళీ పండుగకు సిద్ధమయ్యారు..

**సంప్రదాయాల హెూళీకి వేళాయే..**

ఏడాదికోసారి సంప్రదాయబద్ధంగా జరుపుకునే హెూళీ పండుగకు వేళైంది. హెూళీని పురస్కరించుకుని సోమవారం ఉదయాన్నే ఒక సుహృద్భావ వాతావరణంలో వేడుకలు ప్రారంభం కానున్నాయి. హెూళీ వేడుకల్లో ప్రధానంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం మహా ప్రీతి. గమనించాల్సిందేంటంటే ఈ రంగులను అందరికీ పూయరు. ఎవరైతే వరస అవుతారో వారికి మాత్రమే పూస్తారు. అంటే.. బావ మరదళ్లు, బామ్మర్దులు, భార్యాభర్తలు, స్నేహితులు, ఇతరులెవరికైనా పూయొచ్చు. అయితే కన్నవారిపై, తోబుట్టువులపై రంగులు చల్లరు. ఇక ఈ రంగు కోసం మోదుగుచెట్టు పువ్వులను తెంపి వేడినీటిలో ఉడికించగా వచ్చిన రంగు ద్రావణాన్ని రంగుగా వాడతారు. కనీ ఇప్పుడు మరీ అంతగా సంప్రదాయాలను పాటించడం లేదు కనుక మార్కెట్లో విరివిగా లభించే వివిధ రకాల రంగులను వాడుతున్నారు. వాటిని నీటిలో కలిపి ఒకరిపై ఒకరు రంగును చల్లడం చేస్తారు. ఇలా సంతృప్తి చెందనివారు ఇంకో అడుగు ముందుకేసి మొఖానికి మసిబొగ్గు పూయడం, తలపై కోడిగుడ్లను పగలగొట్టడం చేస్తారు. ఉదయం నుంచి స్నేహితులు ఒకరొకరుగా జతకట్టి ఒక బృందంగా ఏర్పడి వాడవాడ, ఇంటింటికి వెళ్లి వారికి రంగు పూసి, హెూళీ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. ఆ తర్వాత వారిని వారి బృందంలో చేర్చుకొని ఇంకా ఎవరైనా ఉన్నారా? అని అన్వేషించి, వెంటాడి వేటాడి మరీ రంగు చల్లేస్తారు. హెూళీ రంగులు ఇష్టపడని వారు, భయపడేవారు, బిడ్డకస్తులు ఇంట్లోనే దాగి ఉండడం కొన్ని చోట్ల జరుగుతుంటుంది. పట్టణాల్లో కూడా హెూళీ వేడుకలు ఘనంగా జరుగుతాయి. కామదహనం తర్వాత హెూళీ పండగ రోజు ఏదైనా అపార్టుమెంట్, కాలనీవాసులు, బంధువులు, స్నేహితులు ఎవరికి వారు బృందాలుగా ఏర్పడి పాత బట్టలు ధరించి రంగులు పూసుకుంటూ, స్వీట్లు పంచుకుంటూ హెూళీ జరుపుకుంటారు. కొందరు బ్యాండ్ మేళంతో ఊరేగింపుగా బైక్ ల మీద, కార్ల మీద షికారు వెళ్తారు. దావత్ లాంటివి చేసుకుంటూ ఎంజాయ్ చేస్తుంటారు.

## విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా బోగోజు భద్రయ్య చారి

**పెద్దవంగర మార్చి 24(జనం సాక్షి) :** తెలంగాణ విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా బోగోజు భద్రయ్య చారిని నియమిస్తున్నట్లు సీనియర్ పాత్రికేయులు ఓదెల.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ



సందర్భముగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని జిల్లాలో ప్రింటు ఎలెక్ట్రానిక్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న విలేకరులని ఒక తాటి పైకి తీసుకువచ్చి వారి సమస్యలపై స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుక పోయి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎంతో మంది పేద విశ్వబ్రాహ్మణ యువత జర్నలిస్టులుగా రాణిస్తూ అనేక ఇబ్బందుల నడుమ వృత్తి బాధ్యతలు నిర్వహిస్తూ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. హైదరాబాద్ కేంద్రంలో రాష్ట్రంలోని జర్నలిస్టులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వానికి మెమోరాండం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## కిక్కే కిక్కు

బాటిళ్లను డంప్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసుల ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువై ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున బెల్టు దుకాణాలు దాబాలు కొనసాగుతూనప్పటికి దాబాలు బెల్టుషాప్ లపై పోలీసులు ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షన కరువు కావడంతో బెల్టు షాప్ లు దాబాలు ముడుపువ్వులు అరుకాయలుగా కొనసాగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా పోలీసులు ఎక్సైజ్ అధికారులు దాబాలపై బెల్టు షాప్ లపై చర్యలు తీసుకుంటారో లేదోనని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో 180 మంది రైతుల ఆత్మహత్యలు

కూడా రైతుబంధు ఇస్తామని మోసం చేసింద్రనీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలువకు పుష్కలంగా నీళువచ్చినాయి,రైతులు రెండు పంటలు పండించుకుని సంతోషంగా ఉండేటోల్లు కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బంగారు పంటలు పండేవి అన్నారు.కాంగ్రెస్ వచ్చాక నీళ్లు లేవు, కరెంటు లేదు. మోటార్లు కాలిపోతున్నయి. ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నయి. కేసీఆర్ రైతు బిడ్డ కనుక రైతుల కోసం తండ్లాడిండు సకాలంలో ఎరువులు, విత్తనాలు, కరెంటు, నీళ్లు ఇప్పించిండు రైతుబంధు, రైతు బీమాతో రైతులకు ఆదుకున్నడనీ రైతులకు గుర్తు చేశారు.ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. వడగండ్ల వానలో లక్షలాది ఎకరాల్లో పంటనష్టం జరిగింది. రాజకీయాలు మాని వ్యవసాయ క్షేత్రాలకు వచ్చి రైతులకు ఆత్మవిశ్వాసం కల్పించాలి అని నీళ్లందించడం విఫలమైన ప్రభుత్వం రైతుకు వెంటనే ఎకరానికి 25 వేల నష్ట పరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు.దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే ఆత్మస్థైర్యం కోల్పోతారు. కాంగ్రెస్ హామీ ప్రకారం పచ్చని వడ్లకు 500 బోనస్ ఇచ్చి కొనాలని డిమాండ్ చేస్తున్నామని బోనస్ ఇవ్వకుండా పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్ కు లేదు అని అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం బీ ఆర్ ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,పెద్ది సుదర్శన్ రెడ్డి,పార్టీ కార్యకర్తలు,రైతుకు పాల్గొన్నారు.

## బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలి

సింధూరి హెూటల్ సమావేశ మందిరంలో ఆదివారం జిల్లాలోని గౌడ కులస్తులు, బిసి కులస్తులతో గెట్ టు గేదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధార్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి తాళ్లపెల్లి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శేషగిరిరావు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చట్టసభలలో బీసీల సమస్యల పరిష్కారానికి గళం వినిపించాలంటే తెలంగాణలో ఉన్నటువంటి బీసీలు ఐక్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతేకాక తెలంగాణ రాష్ట్రంలో 52 శాతం బీసీలు ఉన్నా, కేవలం బీసీలను ఓటుబ్యాంకుగా మార్చుకుంటూ సీట్లు ఇవ్వడంలో రాజకీయ పార్టీలు తగిన శ్రద్ధ చూపడం లేదని చెప్పారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన 119 స్థానాల్లో 60 సీట్ల వరకు బీసీలకు ఇవ్వాల్సి ఉండగా, కొన్ని వరకే సీట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు ఐక్యంగా కలిసి పనిచేస్తే బీసీ విద్యావంతులు ప్రజాక్షేత్రంలోకి రావడం జరుగుతుందని అన్నారు. అంతేకాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను డబ్బులు ఇస్తేనే ఓట్లు వేస్తారని జనంలో రాజకీయ పార్టీలు ప్రచారం చేస్తూ వారి పబ్బం గడుపుతున్నారని, రాబోయే ఎన్నికల్లో డబ్బులు తీసుకోకుండా విద్యావంతుడిగా మీ ముందుకు వస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం

● ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..



పెద్దవంగర, మార్చి 24(జనం సాక్షి) : కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ప్రభుత్వం విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాంచంద్రు నాయక్ మాట్లాడుతూ. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ.ఏ ఒక్క కాల్వ కూడా తవ్విన దాఖలాలు లేవు.ఘన్పూర్ రిజర్వాయర్ నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు.. రైతులు బాగుపడాలన్న ఉద్దేశం తోటి కాలువలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వం.. కానీ కమీషన్లకు కక్కుర్తి పడి పది సంవత్సరాల నుండి కూడా చెన్నూరు రిజర్వాయర్ ను ఓపెన్ చేయకుండా రైతులను ముంచింది బిఆర్ఎస్ ప్రభుత్వం. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద చల్లడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. తరువాత యశస్విని ఝాన్సీ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు రైతులు బాగుండాలని కాలువలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వమే.. ఈరోజు రైతులను ఆదుకునేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. మూడు సార్లు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే.10 సంవత్సరా?లు ఎమ్మెల్యేగా, 5 సంవత్సరాలు రాష్ట్ర మంత్రి పదవి అనుభవించి పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చెయ్యలేదో చెప్పాలని డిమాండ్ చేసారు.. ఇప్పుడు ఫోటోలకు ఫోజులిస్తూ రైతుల కోసం మొసలి కన్నీరు కారవడం విడ్డూరంగా ఉంది అని వాపోయారు.ఎర్రబెల్లిని ఒక్కటి అడుగుతున్న రైతులపై అంత ప్రేమ ఉంటే 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చెయ్యలేదో ప్రజాక్షేత్రంలో తెలపాలి అని డిమాండ్ చేశారు.రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అనడం దయ్యాలు వేదాలు పలికినట్టుగా ఉందని.. మీ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు ఎంత నష్టపరిహారం అందించారో తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ నెహ్రూ నాయక్, కాకిరాల హరిప్రసాద్, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,పెదగాని సోమయ్య, పాడిశెట్టి సైదులు, సోమ రాజశేఖర్, హరికృష్ణ, బొమ్మరబోయిన రాజు,ఆర్ కే తండా మాజీ సర్పంచ్ జగ్గు నాయక్,పొడిశెట్టి రమేష్,సారయ్య, యాకయ్య,గోపాల్ నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాత ఉత్సవాలు అక్టోబర్ నెలకు వాయిదా

జనగామ బ్యూరో,24 మార్చి (జనంసాక్షి) : స్థానిక జనగామ పట్టణం లోని దుర్గామాత ఉత్సవాలు వచ్చే నెల 26,27,28 తేదీలలో నిర్వహించాలనుకున్న ఉత్సవాలను అక్టోబర్ నెలకు వాయిదా వేశారు. ఆదివారం బతుకమ్మ కుంట విజయదుర్గా మాత దేవాలయ ప్రాంగణంలో అన్ని కుల సామాజిక వర్గాల పెద్దలు పట్టణ ప్రజా ప్రతినిధులు పుర ప్రముఖులు సమావేశం ఏర్పాటు చేసి ప్రముఖ సిద్ధాంతి కృష్ణమాచార్యుల ఆదేశం మేరకు ఉత్సవాన్ని వాయిదా వేశారు. ఆలయ ప్రాంగణంలో గత కొన్ని సంవత్సరాల నుండి నిర్మించిన శివాలయం దుర్గ మాత ఆలయ సాంప్రదాయానికి ఇబ్బందిగా ఉందని, అందువలనే పట్టణ ప్రజలు ప్రధానంగా నిర్వాహకులు గతంలో కష్టనష్టాల పాలైన పాలయ్యారని భావించి శివాలయాన్ని ప్రస్తుతం ఉన్న స్థలం నుండి ఎల్లమ్మ దేవాలయం పక్కనే వాయువ్యంలో నిర్మించాలని సిద్ధాంతి తెలిపారు. శివాలయ నిర్మాణానికి విగ్రహ పున ప్రతిష్టాలకు సమయం పడుతున్నందుకు ఈ ఉత్సవాన్ని అన్ని కుల పెద్దల పట్టణ ప్రముఖులు సమక్షంలో వాయిదా వేశామని ఆలయ కమిటీ తెలిపింది. ఈ విషయాన్ని పట్టణ ప్రజలు మంచి మనసుతో అర్థం చేసుకోవాలని కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజలింగ ఆరాధ్య, ఆలయ అధ్యక్షులు పిట్టల సత్యం, మున్సిపల్ చైర్మన్ పోకల జమున, ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ వాంకుడు అనిత తో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## బంటు పద్మ మృతి పట్ల సీపీఐ నివాళులు



బచ్చన్నపేట మార్చి 23 ( జనం సాక్షి) : సీపీఐ బచ్చన్నపేట మండల కార్యదర్శి బంటు పొందు సతీమణి బంటు పద్మ (48) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మధ్యాహ్నం ఆలింపూర్ స్వగ్రామంలో తుది శ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల సిపిఐ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆది సాయన్న, మంగళంపల్లి జనార్దన్ లు హాజరై మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం బంటు పొందును ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, బచ్చన్నపేట మండల మాజీ కార్యదర్శి ఉమ్మెంతల వెంకట్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.

## పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులుగా గడ్డం వంశీ కృష్ణను గెలిపించాలి



కాసిపేట, మార్చి 24, (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు గా మాజీ కేంద్ర మంత్రివర్యులు కాకా జి. వెంకట స్వామి గారి మనవడు విద్యావేత్త గడ్డం వంశీ కృష్ణ గారిని బారీ మెజార్టీ తో గెలిపించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ బన్న లక్ష్మణ్ దాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాకా కుటుంబం కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని కార్మికులకు పదవి విరమణ అనంతరం పెన్షన్ విధానాన్ని అమలు చేసి నేడు వారి జీవితాల్లో వెలుగులు నింపారు. సింగరేణి నష్టాల్లో ఉంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా మాపై సీజేపించిన ఘనత వారికి ఉందని రైతులకు అందుబాటులో ఎరువుల పరిశ్రమలను తిరిగి ప్రారంభించేలా కృషి చేశారని, విద్య,వైద్య,సేవ కార్యక్రమాలలో వారి సహకారం మరువలేనిది, విశాఖ ట్రస్టు ద్వారా పాఠశాల లకు మౌలిక వసతులు,భవనాల నిర్మాణం, పుస్తకాలు, బెంచీ లను అందచేసి విద్య వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని,మంచి నీటి సమస్యలను నిర్మూలించేందుకు బోరు బావులను, ట్రయాంకర్ల ద్వారా అందించారని పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ గారిని బారి మెజారిటీ తో గెలిపిస్తే ఈ ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగైతాయని,విద్య రంగం అభివృద్ధి చెందుతుందని బన్న లక్ష్మణ్ దాస్ అన్నారు.

## చిల్పూర్ గుట్ట దేవస్థానంలో ఘనంగా చక్రస్నానం



స్టేషన్ ఘన్పూర్ , మార్చి 24 , ( జనం సాక్షి ) : చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారి బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా చక్రస్నానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాల మధ్య హోమం కాల్చారు. చక్రస్నానమానంతరం భక్తులు పుణ్య స్నానం చేశారు.బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరై శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకు న్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవ రెడ్డి, సభ్యులు సంగోజు మోహన చారి, పెద్ది నారాయణ,పుల్యాల నారాయణ రెడ్డి, జక్కుల రాజశేఖర్, కనకం మధు, గాజుల రజిని, బి బాలరాజు, పి కిరణ్ రెడ్డి, మేకల మల్లేశం,గట్టు ఎల్లయ్య, ఏ సత్యనారాయ ణ,బి వికాస్ రెడ్డి, ఉప్పెర గణేష్,ఎస్ మోహన్, దేవాలయ సిబ్బంది రమేష్, వీరన్న, శేఖర్, విశాల్, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

● ఎస్పీ కిరణ్ ఖరే..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): జిల్లా ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. ఈ మేరకు ఆదివారం వారు మాట్లాడుతూ హోలీ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం నేరమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : ఎస్ఐ

రేగొండ, మార్చ్25(జనం సాక్షి): ప్రజలు హోలీ పడుగను ప్రశాంతంగా జరుపుకోవాలని రేగొండ మండల ఎస్సై రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. యువత మద్యం సేవించి వాహనాలను నడపడం నేరమని పేర్కొన్నారు. మండల ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు.

## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీని ప్రకటించడంపై హర్షం

బెల్లంపల్లి, మార్చ్ 24, (జనంసాక్షి) : పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాకా వెంకటస్వామి మనుమడు గడ్డం వంశీని అధిష్ఠానం ప్రకటించడంపై ఆదివారం బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు అంటేనే కాక కుటుంబం గుర్తుకువస్తుందని అన్నారు. కాక కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్లో చాలా అభివృద్ధి చేసిందని, పెద్దపల్లి పార్లమెంటులో ఎక్కడ అభివృద్ధి చూసిన కాకా కుటుంబం చేసిన పనులే గుర్తుకొస్తాయన్నారు. దాదాపు వందల కోట్లతో జైపూర్ పవర్ ప్లాంట్ కాని, గోదావరిఖని ఫర్టిలైజర్ కార్పొరేషన్ చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద వాళ్ళందరికీ బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు వేస్తానని చెప్పి మోసం చేసిందని, బిజెపి పార్టీ మతం పేరుతో, ద్వేషం ఈర్ష, అసూయ లాంటి ప్రమాదకరమైనటు వంటి మనుషులను తయారు చేస్తూ దేశంలో కుల మతాలకు అతీతంగా కలిసి ఉన్నా ప్రజలను విడదీస్తుందన్నారు.

## అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు పోవాలి

● తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



భీమదేవరపల్లి, మార్చి 24 (జనం సాక్షి) : తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 గా జిల్లాలతో పాటు 119 నియోజకవర్గాలు, మండలాలలో కమిటీలు వేస్తూ ఆదివారం భీమదేవరపల్లి మండలంలోని రత్నగిరి గ్రామంలో మండల కన్వీనర్లు బొల్లంపల్లి రాజు ఎల్తూరి ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు పోవాలని సూచించారు. రత్నగిరి అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా చిట్టెంపల్లి రమేష్ ప్రధాన కార్యదర్శి గడిపే పవన్ ఉపాధ్యక్షులు పారునందుల కుమార స్వామి కార్యదర్శి గడిపే రవీందర్,ప్రచార కార్యదర్శి చిట్టెంపెల్లి అనిల్, సహాయ కార్యదర్శి కడారి రాజేష్, కోశాధికారి పారునందుల ఆనందం, కార్యవర్గ సభ్యులు గడిపే సంపత్ ,పాడేపు ప్రశాంత్ చిట్టెంపల్లి నరేష్,ఇల్లందుల అరుణ్,పారునందుల ప్రభాకర్, ఇల్లందుల విష్ణు, గడపే బిక్షపతి, గౌరవ సలహాదారులు గడిపే ఆదాం, ఇల్లందు మధుకర్, చిట్టెంపల్లి సంజీవ్‌ను ఎంపిక చేశారు.

# అభివృద్ధికి అమర ధురంల్లో:మంత్రి సీతక్క





**భైంసా మార్చ్ 24 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని.. ఏం చేసిందంటే.. ఇంటింటికి అక్షింతలు మాత్రమే పంచిందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక సమావేశంలో భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా భైంసాలోని గౌరీ శంకర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి ఆమె ఈ మీటింగ్కు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేవుళ్లు, మతం పేరుతో ప్రధాని మోడీ, ఆ పార్టీ లీడర్లు రాజకీయాలు చేయడమే కాకుండా ఇప్పుడు ఓట్లు అడిగేందుకు వస్తున్నారన్నారు. అప్పట్లో బీజేపీ దేశంలోని ప్రతీ పేదోడి ఖాతాలో రూ. 15లక్షలు జమ చేస్తాననీ చెప్పి.. కనీసం రూ. 10వేలు కూడా వేయలేదన్నారు. కనీసం 10వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఇచ్చిన 5 గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి చూపించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమూచిత స్థానం కల్పించి అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రజల కష్టాలు కన్నీళ్లు తుడిచేందుకే అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ చేశామని పేర్కొన్నారు. చిన్న చిన్న పొరపాట్లతో కరెంటు పోయినా.. బీఆర్ఎస్ లీడర్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తుందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండి, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ. 6లక్షల కోట్లు అప్పులు ఉన్న.. వడ్డీలు కడుతు.. అభివృద్ధి చేసేందుకు ముందుకు పోతున్నావ న్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సమాచారం హక్కు చట్టం తీసుకవస్తే.. ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, నారాయణ్ రావు పటేల్ లు నియోజవర్గంలోని పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకురాగా.. సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మంత్రి సితక్క సమక్షంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఇందులో జిల్లా ఇంచార్జ్ సత్తు మల్లేష్, నాయకులు ఆనందరావు పటేల్, ఓంప్రకాశ్ లడ్డ, బాశెట్టి రాజన్న, బుచ్చన్నతో పాటు వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయిలో ఆదిలాబాద్ జట్టు తృతీయ స్థానం



**నెరడిగొండ మార్చి14(జనంసాక్షి)**సాఫ్ట్ బాల్ లో రాణించిన క్రీడాకారులకు అభినందనలు వెలువరించాయి. ఈనేల మార్చి 23 నుండి 24 వరకు నల్లగొండ జిల్లాలోని ఆలేరు మండలంలో 8వ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ చంపియన్ షిప్ లో ఆదిలాబాద్ బాలుర జట్టు సెమీఫైనల్ మెదక్ జట్టుపై 01 తేడాతో ఓటమి చెంది, హన్మకొండ జిల్లా జట్టుపై 15 రన్నుల తేడాతో గెలిచి తృతీయ స్థానం కైవసం చేసుకుందాని జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున క్రీడాకారులకు ఇండియా సాఫ్ట్ బాల్ జాయింట్ సెక్రటరీ కానపురం శోభన్ బాబు,తెలంగాణ సాఫ్ట్ బాల్ ఉపాధ్యక్షులు అభిషేక్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ లు పాల్గొని బహుమతిలు అందజేశారు. ఆదిలాబాద్ అల్ రౌండర్ క్రీడాకారుడుగా డి వెంకటేష్ కీ అవార్డు అందజేశారు. జిల్లా సాఫ్ట్ బాల్ అధ్యక్షులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్,జిల్లా ఒలెంపిక్ అధ్యక్షులు బాలకూరి గోవర్ధన్ రెడ్డి గిరజానా జిల్లా స్పోర్ట్స్ అధికారి ఫార్ధశరధి,డివైఎస్ఓ వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు గోడం జ్యోతిరాం జాయింట్ సెక్రటరీ నాగరాజ్ శ్యామ్ కోచ్ అఖిల స్నేహ మోహన్ లు అభినందించారు.

## తాడిచెర్ల యాదవ సంఘము ఎన్నిక



**మల్హర్, మార్చి24(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడిచెర్లలో ఆదివారం యాదవులు సమావేశాన్ని నిర్వహించి నూతన సంఘాన్ని ఎన్నుకొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీ అధ్యక్షుగా బొంతల రమేష్ యాదవ్, ఉపాధ్యక్షుగా పన్నాల రాజయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా రాగం రమేష్ యాదవ్ ,సహాయ కార్యదర్శిగా సింగనావేన రాజు యాదవ్,కోశాధికారిగా బొంతల కుమార్ యాదవ్. యూత్ అధ్యక్షుడుగా రాగం సతీష్ యాదవ్,ఉపాధ్యక్షుడుగా నీలం సతీష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా కురాకుల సుమన్ యాదవ్,కోశాధికారిగా గాధనవెన సాగర్ యాదవ్ తోపాటు పదిమంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆత్మకూరి స్వామి యాదవ్, బో యిని రాజయ్య యాదవ్ ,యాదండ్ల రామయ్య యాదవ్ కొడారి బాపు యాదవ్, చింతల కుమార్ రాజ్ కుమార్ యాదవ్,రాగం కుమార్ యాదవ్,ఐలయ్య యాదవ్ పాల్గొన్నారు.


## ఎన్టీపిసి రామగుండం సమస్థ ఆధ్వర్యంలో కాలేశ్వరం ఆలయా అభివృద్ధికి ఎల్ఈడి లైట్స్ ఫ్యాన్లు అందజేత



**మహదేవపూర్ మార్చి 24 ( సాక్షి ).** ఎన్ టిపిసి రామగుండం సమస్థ అధికారులను కాళేశ్వరాలయా అభివృద్ధి పనులు చేయడానికి ఎస్ మహేష్ కార్య నిర్వహణ అధికారి కోరినందున దానికి స్పందించిన రామగుండం సంస్థ చెందిన కేదార్ రంజాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యార్థం కోసం ఎన్ టి పి సి సిఎస్ఆర్ ఆధ్వర్యంలో కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయానికి 50 ఎల్ఈడి ఫ్లోడ్ లైట్స్ 50 ఎనర్జీ ఈఫిసెంట్ ఫ్యాన్లు 50 డస్ట్ బిన్లు దేవస్థానం సూపర్డెంట్ కు అందజేశారు . వీటి విలువ సుమారు నాలుగు లక్షల రూపాయలు ఉంటుందని డిపి సీజమాన్యం వారు తెలిపారు. ముందుగా కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో అభిషేకం చేయించి శ్రీ పార్వతి అమ్మవారి ఆలయంలో వేద పండితులు అర్చక స్వాములు స్వామీ వారి శేష వస్త్రములు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ప్రశాంత్ డీజీఎం హెచ్ఆర్ . ఆదేశ్ పాండే రవి సంభావత్ వేముగంటి యుగేందర్ రావు. ఆరేపల్లి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఎన్టీపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్టిపిసి యజమాన్యం వారు దేవస్థానానం సౌకర్యార్థం నాలుగు లక్షల విలువగల మెటీరియల్ ను అందించినందుకు సూపరిండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

# రంగుల పండుగ

**బచ్చన్నపేట మార్చి 23( జనం సాక్షి)**పిల్లలు పెద్దలు ఆడ మగ అనే తేడా లేకుండా అందరూ కలిసి తీరొక్క రంగులతో సంతోషంగా ఆడుకునే పండగనే రంగుల పండుగ అయితే కొంతకాలంగా రసాయనాలతో కూడుకునే రంగులతో ఆడుకోవడం అందరికీ అలవాటైందని అలాంటి రంగులతో ఆడటం వల్ల ఆరోగ్యానికి హానికరమని తెలిసి కూడా ఎంతోమంది రసాయనిక కలర్లు వాడి అనారోగ్య పాలవుతున్నారని వెనుకటి కాలంలో ప్రకృతిలో మొలచినటువంటి మోదుగు చెట్టు పూలను తీసుకొచ్చి ఉడకబెట్టిన తర్వాత వచ్చే కలర్ను అందరూ వాడేవారని ఈ కలర్ వాడడం వల్ల ఆరో గ్యాని కి ఎలాంటి సమస్య ఉండదని కాబట్టి అందరు గమనించి మోదుగు పూలతో వచ్చే కలర్ను వాడాలని పెద్దలు చెబుతారు



## రక్షణ చర్యల్లో విఫలం అవుతున్న సింగరేణి యాజమాన్యం



**బెల్లంపల్లి, మార్చి 24, (జనం సాక్షి) :**కార్మికుల రక్షణ చర్యల్లో సింగరేణి యాజమాన్యం విఫ లం అవుతుందని టీఎస్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రాం సింగ్ అన్నారు. ఆది వారం ఎస్ ఆర్పీ వన్ లో ప్రమాదానికి గురైన సాదుల సత్యనారాయణ అనే కార్మికుడిని కరీం నగర్ పట్టణంలోని ఆసుపత్రిలో పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అతనికి ధైర్యంగా, ఉండాలని మెరుగైన వైద్యం అందించాలని మెడి కవర్ హాస్పటల్ సూపహ్డెంట్ ను కలిసి మెరుగైన వైద్యం అందించాలని, తోడుగా ఉన్న అతని భార్యకు వసతి గది కల్పించాలని సూపర్డెంట్ తో మాట్లాడారు. సింగరేణి యజమాన్యం కార్మికునికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునే లాగా చూడాలని కోరారు. ఈ ప్రమాదాలకు యజ మాన్యమే పూర్తిగా బాధ్యత వహించాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇచ్చేంతవరకు అన్ని కార్మిక సం ఘాలకు, సేఫ్టీ కమిటీలకు పిలవాలని అన్నారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మ కాయల ఏడుకొండలు, వైస్ ప్రెసిడెంట్ గద్దెల నారాయణ, నాయకులు ఎండి ముజ్జు, పెగడపల్లి రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## కదిలి ఆలయంలో మంత్రి సీతక్క పూజలు

**నిర్మల్ బ్యూరో, మార్చ్24,జనంసాక్షి,,** దిలావర్ పూర్ మండలంలోని సుప్రసిద్ధ కదిలి శ్రీ మాతన్నపూర్ణ పాపారేశ్వరుడిని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పాపాహారేశ్వరుడికి మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాశస్త్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, ఎంపీ టికెట్ ఆశా వాహులు అత్రం సుగుణ,తదితరులున్నారు.



# ఉచిత ఇసుక హామీపై హర్షం



**బెల్లంపల్లి, మార్చి 24, (జనంసాక్షి)** :.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో ఉచిత ఇసుక పంపిణీపై రేవంత్ రెడ్డి సైన్యం ప్రచార కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రములో ఇళ్ల నిర్మాణం కి ఇసుక దొరక్కక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజలు సొంత ఇంటి నిర్మాణం కోసం ఉచితముగా ఇసుక తీసికెళ్ళిందుకు రీచ్ లలో, గోదావరి నది, కృష్ణ నది, స్థానిక వాగుళ్ళో, చిన్న ఉప నదుల నుంచి ఇసుక తీసుక వెళ్లేలా అన్ని జిల్లాల కలెక్టర్లకు, భూగర్భ వనరులశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ మహేష్ దత్త ఎక్కకు ఆదేశాలు జారీ చేయడంపై అభినందనలుతెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సాహోస పేత నిర్ణయం ద్వారా నేడు సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇంట్లో, ఇళ్ల కి మరమ్మత్తులకి ఇసుక దొరకక ఇబ్బంది పడడం పై స్పందించడం గొప్ప విషయం అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంకి, రహదారుల నిర్మాణంకి ఉచితముగా ఇసుకకు అనుమతి ఇస్తూ, అధికారులు ఈ నిబంధనలు ప్రకారం ఇసుక తీసుక వెళ్తున్న ప్రజలకి అడ్డు తగలకుండా ఆదేశాలు జారీ చేయడం గర్వకారణం అన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా కేంద్ర బలగాలతో కవాతు





**భైంసా మార్చ్ 24 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,భైంసా : త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా భైంసాలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యాత్మక ప్రాంతాల్లో పండుగల ప్రశాంతంగా జరుపుకోవడమే కాకుండా ఎన్నికలో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు భరోసా కల్పిస్తామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందునా నగదు, బంగారం, మద్యం రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు. నగదు, బంగారం వాటికి ఆధారాలు ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఇందులో సిఐ రాజారెడ్డి, ఎస్సైలు షరీఫ్, శివ, సీఆర్పీఎఫ్ బలగాలు, స్థానిక పోలీసులు ఉన్నారు.

# ఘనంగా హెూలీ సంబరాలు



**ఖానాపూర్ మార్చి 24 (జనంసాక్షి)**నియోజకవర్గ కేంద్రంలో హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం హెూలీ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక రంగుల బండిని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బండిని మునిసిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద టెంకాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వయసుతో ప్రమేయం లేకుండా అందరూ రంగులు చల్లుకొని హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లిన రంగుల బండి తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద హెూలీ సంబరాలను పురస్కరించుకొని స్వీట్లు పంచుకున్నారు. హెూలీ సందర్భంగా రాజీవ్ నగర్ కాలనీలోని ఫ్రెండ్స్ మహిళలు ఉత్సాహంగా పాల్గొని హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.



కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు మంత్ర రాజ్యం సురేష్, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యామ్ మోహన్ రావు, మున్సిపల్ వైస చైర్మన్ కావలి సంతోష్ లతో పాటు పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, మార్చి 24, (జనంసాక్షి)** :బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం అమ్మఒడి ఎన్జిఒ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అన్నదాత ప్రాజేక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా చేపట్టారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా నేడు 243వ సారి అన్నదానం చేపట్టారు. నేటి కార్యక్రమానికి పూర్తి స్థాయి దాతలు లేకపోవడంతో పేరుచెప్పుకోని శాశ్వత గుప్తా దాత 4000/-రూ, శాశ్వత దాత హైదరాబాద్ వాస్తవ్యులు ఇనుకోండ రమదేవి-ప్రసాద్ వెల్నెస్ కోచ్ 1116/-రూ శాశ్వత దాత బెల్లంపల్లి రైల్వే ఉద్యోగి శ్రీకాంత్ 500/-రూ వీరందరి సహకారంతో అన్నదానం చేశారు. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లేటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశారు. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 243వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రవంలోఅమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య, హనుమాండ్ల నారాయణ, గన్నెవరం తిరుమల చారి, రంగ సురేష్, సిద్ధమల్ల రఘు, కాంధారి ప్రభాకర్, యండి యూసఫ్, పాల్గొన్నారు

# సార్లు గీ బరండీ షాపు కనపడుతలేదా




**బెల్లంపల్లి, మార్చి 24, (జనంసాక్షి)** :బెల్లంపల్లి పట్టణం నేషనల్ హై వే పక్కన ఉన్న గీ బరండీ షాపు అబ్కారి సార్లకు కనబడుతలేదా అని పట్టణ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని దినాలు అంటే అంటే ఎన్నికల కోడ్ లేదు బరండీ షాపు నడిసింది. కానీ ఇప్పుడు పాలన అంతా ఎన్నికల కమిషన్ చేతిలోకి వచ్చినా అబ్కారి అధికారులకు గీ షాపు కనిపిస్తలేదా ఇంకా ఎందుకు నిబంధనలకు విరుద్ధంగా గీ షాపు నడిస్తున్నారు అని పట్టణ ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. మాములు రోడ్లకే వంద మీటర్ల దూరంలో పెట్టాల్సిన బరండీ షాపు బెల్లంపల్లిలో ఎందుకు నేషనల్ హై వే పక్కన ఏర్పాటు చేసిండ్లో ఆఫీసర్లకే ఎరుక. కనీస నిబంధనలు అయిన బడికి, గుడికి, రోడ్డుకు వంద మీటర్ల దూరంలో పెట్టాల్సిన బరండీ షాపు బెల్లంపల్లిలో ఎందుకు రోడ్డు పక్కన పెట్టారు? అదే నేషనల్ హైవే పై బరండీ షాపు పెట్టుడు తోటి నెల రోజులల్ల మూడు యాక్సిడెంట్లు అయ్యి నలుగురు సచ్చిపోయింగ్రు. అయినా అబ్కారి ఆఫీసర్లలో చలనం రాలేదు. సరే అప్పుడు ఎన్నికల కోడ్ లేకుండే మరి ఇప్పుడు ఎన్నికల కోడ్ వచ్చి బెల్టు షాపులు, నాటుసారా, గుడుంబా షాపులను నియంత్రించినట్లు గీ బరండీ షాపును ఎందుకు నియంత్రిస్త లేరు. గీ షాపు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి బంధువు షాపు కావడం వల్లనే గీ షాపు జోలికి అబ్కారి ఆఫీసర్లు వస్తలేరని పబ్లిక్ అనుకుంటుంగ్రు. అబ్కారి ఆఫీసర్లు ఇప్పటికైనా గీ షాపుపై చర్యలు తీసుకుంటారో కండ్లు మూసుకుంటారో సూడాలే మరి ఎం జెస్తారో.

## పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం వంశీని ప్రకటించడంపై హర్షం



**బెల్లంపల్లి, మార్చి 24, (జనంసాక్షి)** :పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాకా వెంకటస్వామి మనుమడు గడ్డం వంశీని అధిష్టానం ప్రకటించడంపై ఆదివారం బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సూరి బాబు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు అంటేనే కాక కుటుంబం గుర్తుకువస్తుందని అన్నారు. కాక కుటుంబం పెద్దపెల్లి పార్లమెంట్లో చాలా అభివృద్ధి చేసిందని, పెద్దపల్లి పార్లమెంటులో ఎక్కడ అభివృద్ధి చూసిన కాకా కుటుంబం చేసిన పనులే గుర్తుకొస్తాయన్నారు. దాదాపు వందల కోట్లతో జైపూర్ పవర్ ప్లాంట్ కాని, గోదావరిఖని ఫర్టిలైజర్ కార్పొరేషన్ చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద వాళ్ళందరికీ బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు వేస్తానని చెప్పి మోసం చేసిందని, బిజెపి పార్టీ మతం పేరుతో, ద్వేషం ఈర్ష, అసూయ లాంటి ప్రమాదకరమైనటు వంటి మనుషులను తయారు చేస్తూ దేశంలో కుల మతాలకు అతీతంగా కలిసి ఉన్నా ప్రజలను విడదీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, జిల్లా సెక్రెటరీ గెల్లి జయరాం నాయకులు రొడ్డ శ్యామ్, మత్తమారి జగన్, అన్వ ర్ ఖాన్, మంతెన కొముర‌య్య, రామగిరి శ్రీను, మంతెన మల్లేష్, జనగామ మల్లేష్, రాజరత్నం, దూదాసు వెంకటస్వామి, బండి లక్ష్మణ్, రాజబ్రహ్మం, రేగుంట రాజలింగు, కాసర్ల యాదగిరి, సాయి కిరణ్, కల్వల కేశవ్ యాదవ్, బాలు యాదవ్, మీస నారాయణ, మత్తమారి రాయమల్లు, కన్నూరి గంధం రాజేందర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సర్టిఫికేషన్,మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ముఖిమోద్దీన్



**నిర్మల్ బ్యూరో, మార్చ్ 24, జనంసాక్షి,** ,జిల్లా మీడియా సర్టిఫికేషన్, మాణిటరింగ్ కమిటీ సభ్యులుగా సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ ముఖిమోద్దీన్ ను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వన్ నియమించారు.పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మెరకు ముగ్గురు సభ్యులతో జిల్లా కలెక్టర్, డిపిఆర్వోతో కలిసి కమిటీ నియమించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చులు, వార్త పత్రికలలో, టీవీ చానల్ లల్లో ప్రకటనలు పర్యవేయుస్తూ రోజు ఎన్నికల కమిషన్ కు నివేదిక సమర్పిస్తారని తెలిపారు. ఈసందర్భంగా ముఖిమోద్దీన్ ను పలువురు జర్నలిస్టులు అభినందించారు.